ప్రియబాంధవి

— చిల్లర భవానీదేవి

"రాజేశ్వరి సీరియస్...స్టార్ట్ ఇమీడియట్లీ"

టెలిగ్రాం చదువుతూనే నేను కలవరపడి పోయాను. నా మనసు మనసులో లేదు.

నా ప్రాణంలో ప్రాణం ఎలా ఉందో ఏమయిందో! బాల్యం నుండీ నా ఆశయాలూ ఆలోచనలు, జీవితంతోబాటు రాజేశ్వరితో కూడా పెనవేసుకున్నాయి. నన్ను అర్థం చేసుకుని ప్రాణంగా మసిలిన రాజీ తప్ప నా మనసును ఇంకెవ్వరూ స్పృశించలేదు, నా భర్త కూడా అంత చేరువుగా రాలేదంటే వింత కాదు.

ఆలోచిస్తూనే హడావుడిగా శ్రీవారికి ఆఫీసుకు ఫోనుచేసి చెప్పి రెండు జతల బట్టలు సూట్‌కేసులో సర్దుకొని విజయవాడ రైలెక్కాను.

ఎందుకింత సడన్‌గా ఈ విధమైన టెలిగ్రాం. మనసు మథనపడుతోంది. గత ఎనిమిది సంవత్సరాలుగా రాజీనుండి ఏ కబురూ అందటం లేదని అసలే బాధపడుతుంటే ఇప్పుడీ టెలిగ్రాం ఏమిటి? నిజంగా రాజీ ఏ స్థితిలో ఉంది. ప్రాణ సమానంగా ప్రేమించిన స్నేహితురాలిని ఆఖరుదశలో చూడబోతోందా!

అద్భుతమైన మేధాసంపత్తిగల శకుంతలా దేవితో పోల్చబడే రాజీ_జీవిత నౌక చివరికి ఏ తీరం చేరుతోంది. రాజీ స్మృతులతో మనసు బరువవుతోంది.

రాజీ వాళ్ళ ఇల్లు తమ యింటి పక్కన ఉండేది. తమది హుందాగా ఉండే మేడ అయినా దాని ప్రక్కన అలికి ముగ్గులువేసి పూలపందిళ్ళు పరచుకున్న పొదరిల్లులాంటి కుటీరం రాజీ వాళ్ళది. చిన్నతనం నుండి ఆటల్లో పెరిగి జీవితాల్లో ఒదగటం ప్రారంభించారు ఇద్దరూ! నాలుగు స్థంభాలాట నుండీ చెమ్మచెక్క, ఒప్పులగుప్ప, వామనగుంటల నుండి చెస్‌వరకూ ఎదిగారక్కడే!

రాజీ వాళ్ళ నాన్న మామూలు స్కూలు మాస్టారు. రాజీ ఆ ఇంట్లో అందరికంటే చిన్నపిల్ల. ఇద్దరు అక్కలూ, ఇద్దరు అన్నలూ ఉండేవారు తనకి. వాళ్ళమ్మ కాసంతబొట్టుతో స్త్రీత్వం మూర్తీభవించినట్లుగా నిరాడంబరంగా ఉండేది. వెలితిని బయటికి రానిచ్చేది కాదు, రాజీ మాత్రం ఆ ఇంట్లో పుట్టదగింది కాదని అంతా అనుకునేవారు.

మట్టిలో మాణిక్యంలా మెరిసిపోయే రాజీని చూసి అందరూ ఈర్ష్యపడేవారు. రాజీ ప్రక్కన తను సూర్యుని ముందు దివిటీలా....కానీ రాజేశ్వరికి తనంటే ప్రాణం!

రాజీ జీవితం గురించి ఎన్ని బంగారు కలలు కన్నదో తనకు మాత్రమే తెలుసు. మనసు విప్పి అన్నీ చెప్పే ఆ అందమైన కళ్ళు భవిష్యత్తులోకి బంగారు స్వప్నాలు పరుచుకుంటూ కన్పిస్తుంటే తనకి విచిత్రంగా అన్పించేది. తాను పెద్ద ఐ. ఎ. యస్ ఆఫీసరు కావాలనేది రాజీ.

"విజ్జీ నేను సాధించగలనా! నాకు పట్టుదల ఉంది గదా...." అని అమాయకంగా అడిగేది.

రాజీకు పలువురిలో గుర్తింపు తెచ్చింది దాని స్వరం! జీవనతరంగాలు ఎగిసిపడే ఆ గొంతులో ఏ పాట అయినా మనోహరంగా తీగలా సాగి పరవళ్ళు త్రొక్కేది. స్కూల్లో బహుమతులు చాలా పోటీల్లో రాజీకే! వాళ్ళ ఇంట్లో సరయిన అల్మారా లేదంటే అన్ని బహుమతులూ తన దగ్గరే దాచింది. 'నేను పెద్దయి ఐ. ఎ. యస్. అయినాక తీసుకొంటాలే!' అనే రాజీని చూస్తుంటే నిజంగా కలెక్టరు అవుతుందనిపించేది.

స్కూల్లో చదివే రోజుల్లో రాజీ అంటే టీచర్లకు, తోటి విద్యార్థులకు అభిమానం. విద్యార్థి యూనియన్ లీడర్‌గా రాజీ ఉపన్యాసాలు అందర్నీ ఆకర్షించేవి. 'ఎందుకి

గొడవలు రాజీ....' అని తానంటే—

"లోకం తెలియాలిగా" అని నవ్వేది.

జలతరంగిణి మీటినట్లుండే రాజీ నవ్వు తనకెంతో ఇష్టం!

రాజీ పదవతరగతి కాగానే మాస్టారు చదువు మానేయమన్నారు. ఎక్కువ చదివి స్తే అంతకంటే ఎక్కువ చదువుకున్న వరుణ్ణి తెచ్చే స్థోమత లేదని ఆయన వాదన.

"చదువు పెళ్ళికోసమేనా! నేను చదువు కుంటాను ఐ. ఏ. యస్.! అవుతాను" మొండి వాదనకు దిగిన రాజీకు ఎవ్వరూ సమాధానం ఇవ్వలేకపోయారు. చిన్నపిల్లయినా రాజీలోని వాదనాశక్తి అమోఘం. ఆశక్తిముందు మాస్టారే తలవంచారు.

"నీకు పెళ్ళి కుదిరినప్పుడు చదువుమానాలి." ఆఖరి అస్త్రం ప్రయోగించారు మాస్టారు. అది జరగదని తెలిసినా రాజీ నవ్వి సరేనంది.

తన చదువు తండ్రికి భారం కాకూడదని ట్యూషన్లు చెప్పేది. పుస్తకాలకి, ఫీజులకి తానే సంపాదించుకునేది. రాజీ పెళ్ళి మాస్టారికి కలే! ఎందుకంటే పైన రాజీ అక్కలకి కుదిరితేగా! తమిద్దరం డిగ్రీలో ఉండగానే రాజీ అమ్మగారుపోయారు. రాజీ మానసికంగా ఎంతో కుంగిపోయింది. తాను బాగా చదివి ఆఫీసరయి అమ్మని సుఖపెట్టాలనుకుంది. కానీ ఆవిడ ఇలా శాశ్వత విశ్రాంతి తీసుకోవటం ఆ అమ్మాయి మనసును విపరీతంగా గాయ పరచింది. యాంత్రికంగా కన్పించేది రాజీ.

ఆ తర్వాత తనకు పెళ్ళయి హైద్రాబాదు వచ్చేస్తుంటే,

"విజ్జీ! నన్ను మర్చిపోవుగా!" అంటూ కన్నీటి సముద్రాలను అపుకుంటూ అడిగిన రాజీను చూస్తుంటే పెద్దగా ఏడ్చేసింది తను.

"నిన్ను మర్చిపోతే నన్ను నేను మర్చి పోయినట్లే..." వెక్కిళ్ళ మధ్య స్నేహితు రాలితో తను అన్నది. అడ్రస్ చేతిలో ఉంచి కదిలి వచ్చేసింది తను.

చిన్నప్పటి నుండి ప్రాణంలో ప్రాణంగా మసిలిన స్నేహితుల మూగవేదన ఒకరికొకరికే తెలుస్తుంది. బ్యాండ్ మేళం బ్రద్దలు కొడు తున్నంతగా హృదయం బ్రద్దలవుతోందని ఎందరికి ఎలా తెలుస్తుంది.

రాజీ మొదట్లో అప్పుడప్పుడూ ఉత్తరాలు రాసేది. ఆ ఉత్తరాల ద్వారా వాళ్ళ సంగతులు తెలుస్తుండేవి. తను కూడా కొత్త కాపురం విశేషాలు రాసేది. రాజీ తన అన్నలు ఉద్యోగ వేటలో చాలాదూరంలో జీవితం నడపాలనే ప్రయత్నంలో ఉన్నట్లు రాసింది. అక్కలకి వివాహమయిందని వ్రాసింది.

విధి రాజేశ్వరితో తీర్చుకున్న రెండవ ప్రతీకారం మాస్టారి అనారోగ్యం.

మాస్టారికి పక్షవాతం వచ్చిందని బాధ పడుతూ రాసిన రాజేశ్వరి ఉత్తరం ముందు పెట్టుకొని కన్నీరు పెట్టుకున్న తనకి శ్రీవారు నచ్చజెప్పారు "ఓసారి వెళ్లిరా" అన్నారు.

ఆ ఇల్లు అలాగే ఉందిగానీ పూలపందిళ్ళు ఎండిపోయాయి. పెచ్చులూడిపోయి వికృతంగా ఉన్నాయి గోడలు. ఇది రాజీ జీవితమా.... ఎలాంటి కలలు కన్నది. అంత తెలివిగల అమ్మాయికి విధి ఇలాంటి జీవితాన్నిచ్చిందా! బాధపడింది తన మనసు.

రాజీకెంతో ధైర్యం చెప్పాక తనఇంటికి రమ్మంది ఉద్యోగ ప్రయత్నానికి. ముందు వప్పుకోలేదుగానీ తండ్రి వైద్యానికైనా సంపా దించాలిగా...నా వెంట వచ్చింది. తండ్రి సంరక్షణ భారం పొరుగువారిపై పెట్టి నాతో హైద్రాబాదు వచ్చిన రాజేశ్వరిలో అవసరానికి అమ్ముడయిన నిస్సహాయత తొలిసారిగా గుర్తించాను.

మాస్టారు నోరులేదు కాబట్టి కన్నీళ్ళతో వీడ్కోలిస్తుంటే నా మనస్సు విచలితమైంది.

రాజీ పరిస్థితి చెప్పి శ్రీవారితో ఓ ప్రయివేటు కంపెనీలో ఉద్యోగం వేయించాను. అంద మైన రాజీ గాజుబొమ్మలా భావరహితంగా మారటం చూసి నా మనసు విలవిలలాడు తోంది. కంపెనీలో మేనేజరు ఆమెపట్ల వెకిలిగా ప్రవర్తించబోయాడని రాజీ ఆ ఉద్యోగం వదిలేసింది. ఆమె అందమే ఆమె పాలిట శత్రువుగా ఎక్కడికిపోయినా వెక్కి రిస్తోంది. ఆకలి చూపులు ఆమె పాతాళంలోకి పారిపోయినా వెన్నంటి వచ్చేట్లున్నాయి.

హఠాత్తుగా రాజేశ్వరి ఓరోజు వెళ్ళి పోతానంది.

"నన్ను క్షమించు విజ్జీ! నీకు శ్రమ ఇచ్చాను" కన్నీళ్ళతో మొహం తిప్పుకుంది.

నా మనసు విలవిలలాడింది.

"మనలో మనకి క్షమార్పణలేమిటే! నన్ను పరాయిగా చూస్తున్నావా!". చేతులు

నాట్యరంగంలో నవ్యకిరణం

సూర్యకాంతి

కళా, సాహితీ, కార్యకలాపాలకు కేంద్ర మైన కాకినాడ నుండి కళారంగంపై మరో కాంతి పుంజం మెరిసింది. ఆ కాంతి పుంజమే 'సూర్యకాంతి'. అఖిల భారత స్థాయిలో రాజమహేంద్రిలోని ఆనం కళా కేంద్రంలో ఇటీవల నిర్వహించిన సంగీత నృత్య పోటీ లలో పాల్గొని సీనియర్స్ విభాగంలో 'నాట్య మయూరి' అవార్డు పొందిన సూర్యకాంతి పేరుకు తగిన విధంగానే నాట్య కళా రంగంలో దివ్యకాంతులను విరజిమ్ముతుందన డంలో అతిశయోక్తి లేదని ప్రముఖులు సైతం ప్రశంసించడం గమనించతగ్గ విషయం.

ప్రముఖ వాణిజ్యవేత్త శ్రీ దంటు సూర్యారావు కుమార్తె సూర్య కాంతి. చిన్నతనం నుంచి నాట్యాచార్య శ్రీ ఎస్. కృష్ణకుమార్ నృత్య దర్శ కత్వంలో రాటు తేలిన సూర్య కాంతి రంగస్థలంపై తన వద నర్తనంతో కూచిపూడి నాట్య సంప్రదాయంలో భామా కాలాపాన్ని అద్భుతంగా ప్రదర్శించి, కళా స్రవంతి సంస్థ వారి ప్రతిష్టాకరమైన 'నాట్య మయూరి' అవార్డును గెలుచుకుంది.

కాకినాడ పి. ఆర్. కళాశాలలో బి. ఎస్సీ రెండో సంవత్సరం చదువుతున్న సూర్యకాంతి కళా రంగంలో విశిష్ట స్థాయికి చేరుకోడానికి మరింత కృషి చేయాలని ఆనాటి కార్య క్రమానికి హాజరైన పుర ప్రముఖులు సూర్య కాంతిని అభినందిస్తూ దీవించారు.

—వై. రామ్‌చంద్, కాకినాడ

పట్టుకుంది తమ. నచ్చజెప్పి వెళ్ళిపోయింది రాజీ.

ఊరెళ్ళిపోయిన రాజీ అడ్రస్ కూడా రాయకుండా ఎన్ని ఉత్తరాలు రాసినా జవాబు లేకుండా ఎనిమిదేళ్ళు కఠిన శిక్ష వేసింది.

గుండె అరచేత పట్టుకొని పెళ్ళిగ్రాంలోని అడ్రస్‌ను అనుసరించి హాస్పిటల్ చేరిన తనకి రాజీ గుర్తుపట్టలేని రూపులో కన్పించింది.

ఈమె రాజీ అంటే ఎలా నమ్మటం... కళగల పిల్ల...అనీ చిదిమి దీపం పెట్టవచ్చు అనీ అందరి పొగడ్తలూ పొందిన రాజీ.... ఈ శవాకారం అంటే నమ్మశక్యం కావటం లేదు.

డాక్టర్ చెప్పింది విని కుప్పకూలిపోయాను. 'నా రాజీ ఒక గంటకంటే బ్రతకదు' అనే సత్యం నా గుండెల్ని పిండేస్తోంది.

'రాజీ...నాకెందుకింత శిక్షవేశావు. సృష్టిలో తీయనిది స్నేహం అంటారు, ఆ స్నేహంలో చేదు ఎందుకు కలిపావు' అక్రోశించాను.

"రాజీ...రాజీ..." నా రోదనకి మెల్లగా కనులు విప్పింది. నన్ను చూడగానే దాని కళ్ళల్లో కోటి సూర్యుల వెలుగు! దీపం ఆరిపోయే ముందు ప్రకాశించినట్లుగా గవ్వు మంటున్నట్లుంది.

"రాజీ ఎందుకిలా...." నోట్లో కొంగు కుక్కుకున్నాను.

ఎండు పుల్లలాంటి చేతిని కదిపి మెల్లగా నాచేయి పట్టుకొంది.

"ఇక సెలవు విజ్జీ...." పెదవులు మెల్లగా గొణిగాయి ఆమె అచేతనమయినట్లు గ్రహించి ఘొల్లుమన్నాను నేను.

"నా రాజీ పోయినా....నేనింకా బ్రతికే ఉన్నాను....భగవాన్ మానవులకీ మమకారాలు ఎందుకు పెట్టావయ్యా" నా ప్రియ బాంధవి శరీరంపై బడి రోదిస్తున్న నామీద నర్స్ చేయి వేసి —

"మీరేనా విజయ"

అవునన్నట్లు తలూపాను.

"మీకిమ్మన్నారు రాజేశ్వరి" అంటూ ఓ ప్యాకెట్ ఇచ్చింది. రాజీని ఆఖరిసారిగా ఆఖరి ప్రయాణానికి పంపాను ఈ పాపిష్టిచేతులతో!

ప్యాకెట్ ఓపెన్ చేసి రాజీ గదిలో కూర్చుని అందులోని నల్లడైరీ చూసి ఉలిక్కిపడ్డాను. ఇది నేను ప్రజెంట్ చేసిందే! ఏంరాసింది నా నేస్తం! మొదటి పేజీలోనే ఇద్దరివీ చిన్నప్పటి ఫోటోలు అతికించుకుంది రాజీ.

ఆ కళ్ళలో ఎంతటి ఆత్మవిశ్వాసం!నమ్మకం! 'ఐ. ఎ. యస్. అవుతా' ననే రాజీ కనుల ముందు నిలిచింది. జీవితంపై ఆశలు అల్లుకున్న అందమైన రాజేశ్వరి ఎందుకిలా శాపగ్రస్తగా తరలిపోయింది.

ఈ డైరీ రాజేశ్వరి జీవితంలో నేను చూడని రెండో ప్రపంచం అయివుంటుంది. వణుకు తున్న చేతులతో పేజీలు తిరగేశాను.

"ప్రియమైన ప్రాణమా!" ఆ సంబోధన తనకి ప్రతి ఉత్తరంలోనూ రాజీ వ్రాసేది. కళ్ళు అక్షరాలబారుల వెంట పరిగెత్తాయి.

"నీవు కానిదేదీ నా జీవితంలో లేదు. కానీ మీ యిల్లు హఠాత్తుగా వదిలివచ్చాక నాన్ననెలా పోషించాలో తెలియక బాధపడ్డాను. యాదృచ్ఛికంగా ఓనాడు రైల్లో తారసపడిన వ్యక్తి దేవుడనుకున్నాను. బొంబాయి నగరానికి



వంటికి రుద్దుకోగా మిగిలిన చిన్నచిన్న సబ్బు ముక్కల్ని పారెయ్యకుండా ఒకచోట ఉంచండి. వాటన్నిటినీ ఒక గుడ్డలో వేసి గట్టిగా బిగించి ఒక మగ్గు నీటిలో పదినిమిషాల పాటు నాననివ్వండి. బయటికి తీసి కొద్దిసేపు అయిన తర్వాత మీకు కావలసిన ఆకారంలో నొక్కి ఎండబెట్టండి. ఇంక మీ స్నానానికి రకరకాల సువాసనలతో కొత్త సబ్బు రెడీ.

— గొల్లపూడి శైలజ

ఉద్యోగం వంకతో నన్ను తీసికెళ్ళి ఓ నరకంలో వదేశాక తెల్సింది. అతను నాపాలిటి మృత్యు వని. నాలాంటి శాపగ్రస్తులెందరో అక్కడ జీవితాలని కరిగించుకోవటం చూసి నీరుగారి పోయాను. నాన్న మందులకని నేను పంపే డబ్బుకు కక్కుర్తిపడి ఆయన చావు వార్త కూడా నాకు తెలియనీయలేదు నా సోదరులు! నేను చేస్తున్నది వాళ్ళ దృష్టిలో ఆఫీసరు ఉద్యోగం. ఇంటి మొహం చూడకుండా నేను ఊహించని విధంగా నా జీవితం సాగించాను. నాన్న పోయారన్న వార్త తెలిశాక ఘోరున ఏడ్చాను. నిజం. విజ్జీ....నీ ఒడిలో తల ఉంచుకుని మనసారా ఏడవాలని ఎంత కొట్టుకున్నానో కానీ నేనా అదృష్టాన్ని దూరంచేసుకున్నాను. నాకు తెలుసు ఈ ఊబినాలోని శక్తిని కరిగించేసింది. నా నీడ కూడా నీ మీద పడకూడదు. అందుకే నీకు ఉత్తరమయినా రాయలేదు.

నేను మీయింట్లోంచి వచ్చేనాటికి నువ్వు కడుపుతో వున్నావు. పాపో....బాబో తెలీదు. ఎవరయినా మనసారా ఆశీర్వదిస్తూ ఐ. ఎ. యస్ చదివించమని కోరుతున్నాను. ఆ పిచ్చి నాకు ఇంకా పోలేదు.

విజ్జీ...శారీరిక హింసకన్నా మానసికంగా చాలా అనుభవించాను. అంతా నా అందం వల్లనే! ఆడదానికి అందమే శత్రువనేది నిజం అయింది నాపట్ల. మనసు ఎవ్వరికీ అక్కర్లేదు. నేనెలాంటి జీవితం కోరాను, నాకెలాంటి జీవితం దొరికిందో చూశావా? నా ఆకారంలో మార్పు చూసి రోడ్ల పైకి తరిమారు.... పేవ్‌మెంటు జీవితం కూడా చూశాను. పరాయి ఆడదాన్ని ఆడదిగా కాక తల్లిగా, చెల్లిగా చూసే రోజు ఈ దేశంలో వస్తుందనే ఆశ పూర్తిగా చచ్చిపోయింది. కనకదుర్గ గుడి మెట్లమీద భిక్షుకిని అయినా నాలోని స్త్రీత్వాన్ని కొందరు పురుషులు గుర్తించారు. గుడిలో దేవతగా కొలిచే స్త్రీని అదే గుడి మెట్లపై దిగజార్చే సంస్కృతి మనదైనందుకు ఏహ్యపడనా...జీవితాన్ని త్వరగా ముగించాలి అన్పించింది. నా జీవితం నేను కోరుకున్నట్లుగాక ఈ సమాజం కోరినట్లు నడిచింది. ఈ ఈ దేశం, ఈ సమాజం నాకు యిచ్చిన జీవితం ఇది...ఇది నా తప్పు కాదు.

దాచి ఉంచిన బంగారం అమ్మి హాస్పిటల్‌కి కట్టాను.

నువ్వు వస్తావు. పోయేలోగా నిన్ను ఒకసారి చూడటం తప్ప నాకు మరే కోరికా లేదు."

సెలవు నేస్తం!

కన్నీళ్ళతో డైరీ ముద్దవుతోంది.

ఈ దేశంలో స్త్రీని స్త్రీగా కాక తల్లిగా కూడా చూస్తారన్న వివేకానందస్వామి మాట నిజమా అనే అనుమానం వస్తోంది. ఆడదాని అందాన్ని కాక మేధస్సును గుర్తించే రోజు ఎప్పటికైనా వస్తుందా! రాజేశ్వరి వంటి జీనియస్‌ల మేథ మట్టిలో కలవకుండా విశ్వానికి వినియోగపడితే ఎంత బాగుండేది.

కకావికలై పోతున్న మనసును అదుపు చేసుకుంటూ మాటిమాటికీ కన్నీళ్ళు అద్దుకుంటూ తిరుగు ప్రయాణమయిన విజయకి డైరీ చెప్పని మరో రహస్యం తెలిస్తే పర్యవసానం ఎలా ఉండేదో!

హఠాత్తుగా తన ఇంటి నుండి రాజేశ్వరి వెళ్ళిపోటానికి కారణం తన భర్త సంస్కార లోపమేనని తెలిసి ఉంటే ఆమె రియాక్షన్ ఎలా ఉండేదో మరి! *